విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 10, జూన్ 2024 8 పేజీలు

ముక్కంటి సేవలో చిత్తూరు కలెక్టరు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని ఆదివారం చిత్తూరు కలెక్టరు షణ్మోహన్ కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఏకాంబరం, పీఆర్వో రవి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కల్కి ఆక్రమించిన పేదల భూములను

ఎపుడు స్వాధీనం చేసుకుంటారు కలెక్టరు గారూ

ఏ పి హేతువాద సంఘం డిమాండు.

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం గ్రామము హరిజనవాడకు చెందిన నిరుపేదల భూములు మూడెకరాల డెబ్బైనాలుగు సెంట్లభూమిని కల్కి అనబడే దొంగబాబా దాదాపు 20 సంవత్సరాలక్రితం ఆక్రమించి , 500 కోట్లరూపాయలతో ఆశ్రమం నిర్మించాడు .ఆక్రమించి , ఆశ్రమం నిర్మించి బిల్డింగులు నిర్మించానుకాబట్టి ఆభూములు నాకేచెందాలని కల్కి ట్రస్టు వారు కోర్టుకి వెళ్లారు.అయితే హైకోర్టు వారు కల్కి పిటిషన్ ను 10/1/2024 నాడు కొట్టేశారు. వెంటనె తిరపతి జిల్లా కలెక్టరు కల్కి ఆక్రమించిన పేదలభూములను , పేదలకు స్వాధీనం చెయ్యవలసిన బాధ్యత ఆయనపైనా , వరదయ్యపాలెం తహశీల్దారు పైన ఉంది .ఈరోజువరకు వారిలో ఏమాత్రం స్పందనలేదు.కోర్టు కల్కి పిటిషన్ కొట్టేసి ఆరునెలలు గడుస్తుంది.హరిజనవాడ రైతులు ఈమధ్య రెండుమూడు అర్జీలుకూడా కలెక్టరు కు పెట్టారు ఏమాత్రం స్పందనలేదు.19/4/2024 నాడు వరదయంపాలెం తహశీల్దారు జిల్లా కలెక్టరు కు వ్రాసిన లేఖలో అభూమి కల్కి అక్రమణ లొనే ఉన్నదని వ్రాశాడు.అయినా కలెక్టరు నుండి స్పందనలేదు .కనుక వెంటనె రెవిన్యూ అధికారులు స్పందించి పేదలభూములను పేదలకు స్వాధీనం చేసి , ఈ 16 సంవత్సరాలనుండి రైతుల పంటనష్టానికి , ఎకరాకు సంవత్సరానికి లక్ష చొప్పున, 60 లక్షల రూపాయలు కల్కినుండి వసూలుచేసి రైతులకు ఇప్పించే ఏర్పాటుచెయ్యాలని డిమాండుచేస్తూ, లేనిఎడల కోర్టు ధిక్కరణ క్రింద కేసు వెయ్యబడునని ఏ పి హేతువాదసంఘం అద్యక్షుడు నార్నెవెంకటసుబ్బయ్య హెచ్చరించారు.

విద్యారంగ బలోపేతానికి నూతన ప్రభుత్వం సహకరించాలి

- ఎస్టియు తిరుపతి జిల్లా శాఖ విజ్ఞప్తి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన విద్యాసంస్కరణలు అమలు చేయడం ద్వారా కొలువుదీరనున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా శాఖ ఏకగ్రీవంగా విజ్ఞప్తి చేసినట్లు ఆ జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు ,జగన్నాధం లు తెలిపారు. తిరుపతిలోని ఎస్టియు భవన్ లో ఆదివారం జిల్లా శాఖ ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో నూతన సంస్కరణలు చేపట్టాలన్నారు, తెలుగు రాష్ట్రంలో తెలుగు ,ఆంగ్ల భాషల్లో బోధన సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ 117 వ జీవోను వెంటనే రద్దుచేసి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి బదిలీలు ,పదోన్నతులు చేపట్టాలన్నారు. గత డి ఏ, పి ఆర్ సి బకాయిలు , పిఎఫ్ ,ఏపీ జి ఎల్ఐ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి కందిపాటి ధనంజయ నాయుడు మాట్లాడుతూ నాడు నేడు, వివిధ యాప్ ల అప్లోడ్ నుండి టీచర్లకు విముక్తి కల్పించాలన్నారు. ఎస్టియు 78వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎస్టియు వ్యవస్థాపకులు శ్రీ ముగ్ధం మొయినుద్దీన్ మరియు ఈనాడు సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు0కు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి, డివిజన్ కన్వీనర్లు వాసు ,సుధాకర్ యాదవ్ , మంచినీళ్ళ వెంకటరమణ ,సురేష్ ,చెంచురత్నం రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు,మితాయి వేణుగోపాల్, గురు ప్రసాద్ ,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి , రాష్ట్ర మహిళా కార్యదర్శి రేణుకా దేవి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మయ్య, తొండు కృష్ణయ్య, శ్రీనివాసులు, గుమ్మడి మురళి, మురళి కృష్ణ, వేంకటేశ్వర రెడ్డి,శైలజ, రమాదేవి, సుజాత, గంగాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఏమీ సేతురా లింగా... ఏమి సేతురా...?

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మొన్నటి వరకు ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏం చెబితే అదే జరిగింది. ఎలా చెబితే అలా జరిగేది. కాలం ఒకే విధంగా ఉండదు కదా..! కాలం మారింది. ప్రభుత్వ మారింది. స్థానిక నాయకత్వం మారింది. 'ఇష్టానుసారం' కూడా మారిపోయింది. కొత్త ప్రభుత్వం కొత్త జీఓతో నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. ప్రభుత్వ జీవో రాక ముందే కొందరు రాజీనామా లేఖలు ఇచ్చేశారు. మరికొందరు ఒక్కొక్కరుగా ఇస్తున్నారు. అయితే ఒకరు మాత్రం ససేమిరా అంటున్నారు. కొత్త ప్రభుత్వం జీవో ఇచ్చింది ఏడాది పాటు కొనసాగుతాను. దీన్ని ఎవరూ కాదనలేరు. ఏమీ చేయలేరని అంటున్నారు. అంతేగాకుండా ఆ పార్టీలో కూడా మా వాళ్ళున్నారు. అన్ని వ్యవహారాలు వాళ్లే చూస్తారు. మరో ఎనిమిది నెలలు కొనసాగుతాను అంటున్నారు. ఎన్నికలకు ముందే ఆ పార్టీ వారితో ఒప్పందం జరిగిందనే గుసగుసలు కూడా ఉన్నాయి. ఇవన్నీ కాకపోయినా పదవి నుంచి తప్పుకోవడానికి అసలు సిసలైన కారణం మరొకటి వెలుగులోకి వచ్చింది. ముక్కంటి హుండీల్లో వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పేరుతో... ఆలయాలను బాగుచేసే సాకుతో... స్వాహా కార్యక్రమాలకు ఎప్పుడో తెరలేపారు. ఇందుకోసం ఈవోలు, ఇంజనీరింగ్ అధికారులు కూడా శాయ శక్తుల సహాయ పడ్డారు. ఇంకా పడుతున్నారు. తమ ఉద్యోగాలను కూడా ఫణంగా పెట్టి మెప్పుకోసం పాకులాడుతున్నారు. నిబంధనలను అడ్డుపెట్టుకొని టెండర్లు లేకుండా... అంచనాలు లేకుండా... అవసరం లేకపోయినా పనులు చేయిస్తున్నారు. ఈ పనుల కోసం ఆయనే పెట్టుబడి పెడుతున్నారు. బినామీ పేర్లతో పనులు జరిపిస్తున్నారు. ఎన్ని విమర్శలు... ఆరోపణలు చేసినా సిమెంటు రాళ్లతో నిర్మాణం చేయడం... స్టీల్ గ్రిల్స్ అమర్చడం... మాస్టర్ ప్లాన్ స్థలంలో ప్రహరి గోడ నిర్మించడం... తాత్కాలిక షెడ్లు వేయడం... తిరుమంజనం గోపురం మెట్లకు పలకలు వేయడం ఇటువంటి అనర్థాలన్నీ జరిగిపోయాయి. కొన్ని ఆలయాల జీర్ణోదరణ పనులు ఇంకా పూర్తి కాలేదు. కుంభాభిషేకాలు జరపాల్సి ఉంది. పనులు పూర్తయి కుంభాభిషేకాలు చేయడానికి మరి కొంత కాలం పడుతుంది. ఆ తర్వాత బిల్లుల చెల్లింపు జరుగుతుంది. అప్పటివరకు పదవిలో కొనసాగి... బిల్లులను మంజూరు చేయించుకుని... ఆలయాలకు సేవ చేసినట్లు కలరింగ్ ఇచ్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా ఎన్నికైన ఎమ్మెల్యేతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని... తన జోలికి రారని కూడా ధీమాగా చెబుతున్నారు. ప్రజా ప్రతినిధి ఊరుకున్నా ఆయన అనుచరులు 'సమయం లేదు మిత్రమా' అనే విధంగా ఉన్నారు. అంతేగాకుండా ఆలయ ఇంజనీరింగ్ పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొనే విధంగా కొందరు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. వారి ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయో .... ఎంతమంది అధికారులు 'బలి' అవుతారో... ఎంతమంది తప్పించుకుంటారో.. ఎంతమందిని తప్పిస్తారో... వేచి చూడాలి. వైసీపీ ప్రభుత్వ హయాంలో అతిగా వ్యవహరించిన కొందరిపై అధికార పార్టీ వారు దాడులకు దిగుతారనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు. ఆ నాయకుడు ఏమీ సేతురా లింగా.. ఏమి సేతురా అని కొందరి వద్ద అంటున్నారట.

బిజెపి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయు సందర్భంగా గూడూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, యువ నాయకులు దయాకర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక టవర్ క్లాక్ సెంటర్ లో భాణాసంచా పేల్చి సీట్లు పంచిపెట్టారు. అనంతరం విశ్రాంత ఉద్యోగుల భవనంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రాత్రి 7.15 నిమిషాలకు ఢిల్లీలో ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకార సమయంలో పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం వద్ద భారీగా బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు మధ్య నరేంద్ర మోడీ జై, జై నరేంద్ర మోడీ, జై బిజెపి అంటూ కేరింతలు నడుమ నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా బిజెపి అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ దేశాభివృద్ధి ఎన్డీఏతోనే సాధ్యమవుతుందన్నారు. ఎన్డీయే కూటమి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కోటారెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సురేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాల సురేష్, రావుల శ్రీనివాసులు, యువమోర్చా నాయకులు మనోజ్, బిజెపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, వినిష్ యాదవ్, చిట్టి, ప్రేమ్ సుందర్, శివ, జనసేన నాయకులు చంద్రనీల్, నయీం, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బీజేపీ సంబరాలు

విశాలాంధ్ర - గూడూరు : కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి భాగస్వామ్య బీజేపీ ప్రభుత్వం నూతన మంత్రి వర్గ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద ఆదివారం సాయంత్రం బీజేపీ సీనియర్ నాయకులు నర్రా సంజీవ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. బాణా సంచా కాల్చి ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు నర్రా సంజీవ నాయుడు, చెంచురెడ్డి, రూరల్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, భారతీయ యువ మోర్చా నాయకులు గిద్దలూరు మనోజ్ కుమార్, మీరా సాహెబ్, రావుల శీనయ్య, ఎన్ శ్రీనివాసులు రెడ్డి, రెట్టపల్లి సురేష్, రమేష్ యాదవ్, దాసరి ఆనంద్, మేనకూరు శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం అక్రమాల సూత్రధారులను వదలొద్దు

జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిపై ఐదు సంవత్సరాలలో మద్యం కొనుగోళ్లపై జరిగిన అక్రమాలపై సీఐడి కేసు నమోదు చేసిందని, కానీ ఈ కేసులో అసలు సూత్రధారులైన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని, మాజీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిలు అసలైన సూత్రధారులని కడప జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి పి.మునిశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన చాపాడులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం తయారీ కొనుగోళ్లు, సరఫరా, విక్రయాలు అన్నింటిని అధికారం అడ్డం పెట్టుకొని దాదాపు 5సంవత్సరాలలో 20వేల కోట్లు ప్రభుత్వ సొమ్మును కాజేయడమే కాక ఈ ఐదు సంవత్సరాలలో దాదాపు 5వేల మంది నాసిరకం మందులు త్రాగి మరణించారని అన్నారు. వీరి పైన ఆధారపడిన కుటుంబాలె రోడ్డుపాలైనాయన్నారు. చిన్న చిల్లర దుకాణాలు వద్ద కూడ డిజిటల్ లావాదేవీలు ఉంటాయని, గత ఐదు సంవత్సరాలలో 1,24,000కోట్ల మద్యాన్ని అమ్మి గత ప్రభుత్వం భారీ దోపిడికి పాల్పడిందని అన్నారు. ఈ కుంభకోణంపై విచారించాలంటే సీఐడి ఎంక్వైరి చేసి ప్రభుత్వ సొమ్మును పేద ప్రజల ప్రాణాలు పోవడానికి కారణమైన ప్రభుత్వాధికారులను, జగన్‌మోహన్ రెడ్డిని, సజ్జల రామకృష్ణారెడ్డిని శిక్షించవలసిందిగా కోరారు.

నవరత్న నిలయంపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

విగ్రహాలు, శిలాఫలకాలు ధ్వంసం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతమైన రాజీవ్ నగర్ లో నిర్మించిన జగనన్న నవరత్నాల గుడి పై శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు దాడి చేశారు. శిలాఫలకాలను, వైఎస్ఆర్ చిత్రపటాలను ధ్వంసం చేశారు. నవరత్నాల నిలయం ముందు నిర్మించిన రైతు గ్రామీణ మహిళ విగ్రహాలను కూడా కూల దోశారు. వివరాల్లోకి పోతే రాజీవ్ నగర్ లో సుమారు 2 వేల మంది పేదలకు జగనన్న కాలనీ పేరిట ఇంటి స్థలాలను ఇచ్చారు. కాలనీకి ముందు అప్పటి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జగన్ కు కృతజ్ఞతగా నవరత్నాలు నిలయాన్ని నిర్మించారు. ఈ నిలయంలో నవరత్నాలు పథకాలను ప్రతిబింబించేలా కట్టడాలు, వైఎస్ ఆర్ చిత్రపటాలు, రైతులు, పల్లెటూరి దంపతుల విగ్రహాలు, ఫిర్యాదులు పెట్టె కూడా ఏర్పాటు చేశారు. అయితే ఏడాది జూన్ 4న టీడీపీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో శనివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు సుమారు 40 మందికి పైగా ఆటోలలో హల్ చల్ చేస్తూ నవరత్నాల గుడిపై దాడి చేసినట్లు సమాచారం. అంతేకాకుండా శ్రీకాళహస్తి-పిచ్చాటూరు రోడ్డు మార్గంలో రాజీవ్ నగర్ పరీవాహక ప్రాంతమంతా కొందరు వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న అక్రమ కట్టడాలను కూడా కూలదోసే ప్రయత్నం చేసినట్లు తెలిసింది. అంతేకాకుండా ఆ కట్టడాలలో మీటర్లు పగలగొట్టి, బోర్లలో పైపులు బయటకు లాగి మోటరు ఎత్తుకెళ్లారని సమాచారం. ఆ సమయంలో గస్తీకి వచ్చిన పోలీసులను చూసి ఆ దుండగులు పారిపోయినట్లు సమాచారం. ఈ విషయంపై టూటౌన్ పోలీసులను వివరణ కోరగా తమకు మున్సిపల్ అధికారుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలియజేయడం గమనార్హం.

వరదను సత్కరించిన ఏపీజీఈఏ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని ఆదివారం సాయంత్రం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏపీజీఈఏ) యూనియన్ నాయకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిని సత్కరించిన వారిలో ఏపీజీఈఏ తాలుగా యూనిట్ అధ్యక్షులు ఎంపీ ప్రభాకర్ రావు, కార్యదర్శి రామచంద్రయ్య, కోశాధికారి ఎం.శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ శోభారాణి, ఆసుపత్రి సూపరిండెంట్ ఆనంద్‌బాబు, హంస జిల్లా ప్రెసిడెంట్ బండి రాజారత్నం, వైస్ ప్రెసిడెంట్ ఓబులేసు, ట్రెజరర్ ప్రకాష్ బాబు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతా

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కక్ష సాధింపు చర్యలు ఎవరూ చేయకూడదని చెప్పారని, కేవలం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళతానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు ప్రజలు తనకు 23వేల ఓట్లు మెజార్టీ ఇచ్చారని, తనకు సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి వెళ్లారని కేవలం 11సీట్లు సాధించారంటే ఎంత దుర్మార్గమైన పాలన ప్రజలకు అందించారో తేలిందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా తనను ఎవరైనా నేరుగా వచ్చి కలవచ్చు అని తెలిపారు. 2019 ఎన్నికల్లో టీడీపీ 23సీట్లు సాధించి ప్రతిపక్షంలో నిలిచిందని, నేడు వైసీపీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా కూడ లేదని అన్నారు. రానున్న 5సంవత్సరాలలో ప్రజలకు సుపరిపాలన అందిస్తూ అటు రాష్ట్రాన్ని ఇటు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పయనింపచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆసం రఘురామిరెడ్డి, కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనల్లో గూడూరు ఎమ్మెల్యే పాశిం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ పరిధిలోని హొసన్నా ప్రార్థన మందిరంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తో పాటు ఆయన సతీమణి సంధ్యారాణి ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్టియన్ సోదరులకు అభినందనలు తెలిపారు. తనను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

బ్రహ్మం సాగర్ నీరు అందక

అలమటిస్తున్న కార్మికులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలో బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ లో అడుగంటిన నీరు. బద్వేల్ మున్సిపాలిటీకి తరలించే నీరును అందకపోవడంతో డబల్ మోటార్లు పెట్టి నీటిని మరోసారి తరలించి అక్కడినుంచి నీటిని శుద్ధి చేసేందుకు మిషన్ ద్వారా పంపించిన బురద నీరు బయటికి రావడంతో మిషన్ల ద్వారానే శుద్ధి చేసిన బురద నీరే వస్తుందని ప్రజలు అదే నీళ్లు ఉపయోగించుకుంటున్నారు. గతంలో కూడా నీరు శుద్ధి లేదని పలుమార్లు పత్రికల్లో కథనాలు వచ్చిన అధికారులు అప్పుడప్పుడే కొత్త గొప్ప పని చేయడం మల్ల ఏదో విధంగానే నీటిని బద్వేల్ పట్టణానికి పంపిస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో బ్రహ్మ సాగర్ నుండి బద్వేల్ పట్టణానికి రక్షిత మంచినీరు కొరకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 110 కోట్ల రూపాయలతో నిధులు కేటాయించి ప్రజలకు రక్షిత మంచినీరు ఏర్పాట్లను చేసి బద్వేల్ పట్టణానికి పైపు లైన్ ద్వారానీరును అందించారు. ఇప్పుడు బ్రహ్మ సాగర్ లో నీరు అడుగంటడంతో మోటార్లకు నీరు అందక అక్కడ పనిచేసే సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఇప్పుడు బ్రహ్మ సాగర్ లో నీరు అడుగంటడంతో మోటార్లకు నీరు అందక అక్కడ పనిచేసే సిబ్బంది అవస్థలు పడుతున్నారు. మోటార్లను అదనంగా ఏర్పాటు చేసి మరో మోటార్ నుండి మరో మోటార్ వరకు నీటిని శుద్ధి చేసేందుకు పంపడం జరుగుతుంది. అక్కడ మురికి నీరు శుద్ధి చేసే మిషన్లకి వెళ్ల శుద్ధ నీరంతా బయటికి రావడం మిషన్లతో బయటికి పంపిస్తున్నారు. అదనంగా మోటర్లు వేసిన అక్కడ విద్యుత్ ట్రాన్స్ ఫారాలు సరి లేకపోవడంతో మోటార్ రిపేర్ వచ్చి వారానికి రెండు మోటర్లు రిపేరు వస్తూ డబ్బులు ఒక మాటకు 10000 చొప్పున ఖర్చు వస్తుందని నీటిని స్టాక్ పెట్టే విషయంలో అధికారులు కొంత నిర్లక్ష్యం చూపడంతోనే ఇప్పుడు అవస్థలు తప్పడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. కోట్లది రూపాయల ఖర్చు చేసిన శుద్ధ నీళ్ళు మాత్రం ప్రజలకు చేరవేస్తున్నారని శుద్ధి చేసే విషయంలో అధికారులు ప్రయత్నిస్తున్న ప్రయత్నం ఫలించడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. బ్రహ్మంగారిమఠం మండలం వారికి కూడా ప్రతి గ్రామానికి రక్షిత మంచినీరు అందించే విషయంలో అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొన్ని గ్రామాలకు మాత్రమే రక్షిత మంచినీరు అందుతున్నాయని కూతంత దూరంలో ఉన్న మఠం టౌను గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలోని జింకల నగర్, సాయిబాబా నగర్ కూడా నీరు పోకపోవడం బద్వేల్ కు వెళ్లే నీటిలో గొర్లె వీడు పంచాయతీ గ్రామాలకు కూడా సరిగా అందకపోవడం తోట్లపల్లి వరకే అందుతున్నాయని అధికారులు మిగతా గ్రామాలకు నీరు అందించే విషయంలో కొంత జాప్యం జరుగుతుందని బ్రహ్మ సాగర్ నుండి అన్ని గ్రామాలకు నీరు అందే విధంగా చూడాలని గ్రామస్తులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఘనంగావేలంగాని మాత23వ

వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలం పరిధిలో పలుగురాళ్లపల్లె గ్రామం నందు పునీత వేళంగాని మాత 23వ వార్షికోత్సవాన్ని రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించారు. మొదటిరోజు ఉదయం 9 గంటల నుండి అమగంపల్లె విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ దేవరాజ్ గారి ఆధ్వర్యంలో దివ్య బలి పూజ కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజున ఉదయం 9 గంటల నుండి గ్రామ పురవీధుల గుండా వెలంగాని మాత ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. దివ్యబలి పూజకు ఆర్క్వెస్ట్రా సింగర్స్ బ్రహ్మంగారిమఠం మండల టిడిపి అధ్యక్షులు చెన్నపల్లి సుబ్బారెడ్డి, రెండవ రోజు రాత్రికి ఆర్కెస్ట్రా పలుగురాళ్లపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మార్తమ్మ జయన్న కుమారుడు ప్రవీణ్ కుమార్ టీచర్. దాతలుగా సహకరించారు. చిన్న బండ, పెద్ద బండ, వృషభరాజములచే బండలాగుడు పోటీలను నిర్వహించారు. పెద్ద బండ లాగిన వృషభరాజములకు బహుమతుల దాతలు మొదటి బహుమతి పుట్టా సుధాకర్ యాదవ్, రెండో బహుమతి చెప్పలి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, నాగరాజు, మూడవ బహుమతి పుట్ట పెద్ద పోలమ్మ, నాలుగో బహుమతి కీర్తిశేషులు దుగ్గన బోయిన సుబ్బయ్య కుమారుడు సుబ్బారావు, సింగసాని సిద్దయ్య, ఐదో బహుమతి బసిరెడ్డి సిద్దారెడ్డి, ఎఆర్ కానిస్టేబుల్, చిన్న బండ బహుమతి దాతలు: మొదటిబహుమతి కొర్రపాటి ప్రభాకర్, రిటైర్డ్ వార్డెన్, రెండవ బహుమతి గద్దం శివ కండక్టర్ కుమారుడు సాయి, మూడవ బహుమతి దక్కించుకున్నారు.

శ్రీవారిమెట్టు,భక్తాంజనేయ స్వామి వారికి

కన్నుల పండుగగా పుష్పాభిషేకం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం,మిట్టపాలెం పంచాయతీ, శ్రీవారిమెట్టు మార్గంలో వెలసియున్న శ్రీభక్తాంజనేయస్వామి వారికి ఆదివారం పుష్పాభిషేక మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. హనుమాన్ జయంతి అనంతరం స్వామి వారికి పుష్పాభిషేకం నిర్వహించడం సంప్రదాయం. ఈ నేపథ్యంలో స్వామి వారికి వివిధ రకాల సుగంధభరితమైన ఒక టన్ను పుష్పాలను కానుకగా భక్తులు అందజేశారు.ఆలయ అర్చకులు పుష్పాభిషేకం కన్నుల పండుగగా నిర్వహించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

తిరుపతి ప్రెస్ క్లబ్‌లో రామోజీరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి ప్రెస్ క్లబ్ లో రామోజీరావుకు ఘన నివాళి అర్పించడం జరిగింది. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యదర్శి బాలు, ఉపాధ్యక్షులు రమేష్, ట్రెజరర్ శ్రీకాంత్, ఏపీయూడబ్ల్యూజే తిరుపతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్, ట్రెజర్ చంద్రబాబు, ఐజేయు కౌన్సిల్ సభ్యులు మన్నెం చంద్ర శేఖర్ నాయుడు, మురళి, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు గిరిబాబు, ఎడిటర్స్ అసోసియేషన్ నాయకులు లక్ష్మీపతి, సీనియర్ జర్నలిస్టు లు ఉమా మహేశ్వర రావు, ప్రకాష్, మునిరాజ, క్రిష్ణయ్య, దినేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు యం. రెడ్డి రమేష్ బాబు, టి సురేష్ కుమార్, వి జయ ప్రకాష్ నాయుడు, భాస్కర్ నాయుడు రాబోయే ప్రభుత్వం ఉద్యోగస్తులతో స్నేహపూర్వకంగా మెలగాలని. విద్యావ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి పూర్వ వైభవం కల్పించాలని. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దుచేసి. తొందరగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ పక్షాన కోరడం జరిగింది, ఎమ్మెల్యే గారు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.

సందర్శకులను ఆకట్టుకునేలా నగర వనం

-రూ.2 కోట్లతో ఆధునీకరిస్తున్న ఏకోపార్కు -శరవేగంగా జరుగుతున్న నిర్మాణ పనులు

విశాలాంధ్ర - కార్వేటినగరం:పుత్తూరు- కార్వేటినగరం మార్గ మధ్యలో ఉన్న దాదాపు 50 ఎకరాల్లో విస్తరించి ఉన్న కుప్పాని గుంట అటవీ ప్రాంతాన్ని పట్టణ ప్రజల సౌకర్యార్థం నూతన హంగులతో ఏకో పార్కుగా రూపుదిద్దుతున్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఇందులో కొంత భాగాన్ని చిన్నారులకు స్విమింగ్ పూల్, బోట్ షికార్,స్కేటింగ్, పుత్తూరు, కార్వేటినగరం పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలు సాయంత్రం వేళలో వాకింగ్ సేద తీరేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే, ముఖ్య అతిథులు భస చేసేందుకు అన్ని సౌకర్యాలతో కూడిన గెస్ట్‌హౌస్ నిర్మాణం చేయడానికి పనులు వేగవంతం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామితో పాటు, జిల్లా అటవీశాఖ అధికారి కూడా ఏకో పార్కు నిర్మాణం చేస్తున్న కుప్పానిగుంట నర్సరీ ప్రాంతాన్ని సందర్శించి పార్కు ఏర్పాటుకు చేపట్టాల్సిన ప్రణాళికను పరిశీలించడం జరిగింది. నిత్యం వాహన చోదకులతో కిటకిటలాడుతున్న కార్వేటినగరం, పుత్తూరు రోడ్డుకు మధ్యలో ప్రభుత్వం నగరవనం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందంటున్నారు. నగరవనం ఏర్పాటు వల్ల ఒత్తిడిలకు లోనైన ఉద్యోగులు, సెలవు రోజుల్లో విద్యార్థులకు, విశ్రాంతి ఉద్యోగులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరే విధంగా ప్రభుత్వం నూతన హంగులతో సౌకర్యాలతో కూడిన నిర్మాణాలు జరుగుతున్నాయి. నగరవనం పార్కు అటు పుత్తూరు, ఇటు కార్వేటినగరానికి తలమానికంగా ఉంటూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిలో ఒక్కటిగా ప్రజలకు గుర్తిండి పోతుందని ఆ ప్రాంతానికి చెందిన వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.-అద్భుతంగా రూపుదిద్దుకుంటోంది కుప్పానిగుంటలో ప్రభుత్వం నిర్మాణం చేపడుతున్న నగరవనం పార్కు అందరని ఆకట్టుకునేలా తయారు కానుంది. అద్భుతంగా రూపుదిద్దు కుంటున్న ఈ పార్కు కార్వేటినగరానికి తలమానికం కానుంది. చిన్నారులు మొదలు, అన్ని వర్గాల వారినీ ఆకట్టుకునేలా తయారవుతోంది. కుప్పానిగుంట నర్సరీ ప్రాంతానికి ఇది వన్నెతేనుంది.కార్వేటి నగర వనం నియోజకవర్గానికి ఏకైక అద్భుతమైన పార్కుగా నిలవనుంది.పద్మనాభశెట్టి, విశ్రాంతి ఉద్యోగి, పుత్తూరు-ఆకట్టుకునేలా ఉండనూతనంగా తయారవుతున్న కార్వేటినగర వనం అన్ని వర్గాల వారిని ఆకట్టుకునే విధంగా సిద్ధమవుతోంది. ప్రత్యేక హంగులతో తయారవుతున్న నగరవనం పార్కు మరింత ఆహ్లాదకరమైన వాతావరణం అందించే విధంగా నిర్మాణం కానుంది. రూ. రెండు కోట్లతో దీనిని ఆధునీకరించి, త్వరలో అందుబాటులోకి రానుండడం ఆనందంగా ఉంది.

బొజ్జల విజయం ప్రజా విజయం

- తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగంరాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రశాంతంగా జీవించే శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల జీవితాలను అతలాకుతలం చేసి, నిత్యం దాడులు, దౌర్జన్యాలతో భయానక వాతావరణాన్ని కల్పించిన బియ్యపు మధుసూదన రెడ్డిని ఓడించి విజయం సాధించిన బొజ్జల సుధీర్ రెడ్డిది ప్రజా విజయం అని తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ ఎన్నికలలో దుర్మార్గపు అకృత్యాలకు ప్రతిరూపమైన బియ్యపు మధుసూదన రెడ్డిని ఓడించడానికి ప్రజలంతా ఒక్కతాటిపై వచ్చి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో పెద్దయెత్తున ప్రజా ఉద్యమం ద్వారా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ వైపు అండగా నిలబడి, చారిత్రాత్మక గెలుపును సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజయంలో వారి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి పాత్ర అద్వితీయమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్నికలలో గెలుపు, రిషితా రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం స్థానిక యన్టీఆర్ నగర్ కూడలిలో కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ యం. ఉమేష్ రావు, మదనమోహన్, పూల శేఖర్, శివ, బాలయ్య, గురుమూర్తి, నాగమ్మ, సుబ్రహ్మణ్యం, సులేమాన్, సురేష్, నున్నా గోపాల్, కోటయ్య, శేషయ్య, శంకర్, తేజ, ముని, కరుణాకర్, నంద, గణేష్, లోకేష్, శీను, ప్రసాద్, సాలర్, సుధాకర్, మోహన్, చాంద్ బాషా, సాధక్ అలీ, కుప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వెలుగులో పనిదొంగలు..??

-రాజకీయ అండదండలతో విధులకు డుమ్మా

-నెలలతరబడి ఇదే తంతు -పర్యవేక్షణ కొరవడడమే కారణమా

విశాలాంధ్ర-వెదురుకుప్పం:మండలంలోని వెలుగు కార్యాలయం పరిధిలో పనిచేసే అధికారులు, సిబ్బంది కొందరు రాజకీయ ప్రాబల్యంతో సమయపాలన పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొందరు సమయపాలన పాటించకపోగా మరికొందరు నెలల తరబడి ఉద్యోగాలకు రాకపోవడం కొసమెరుపు.మహిళా సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వాలు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సంకల్పించింది.సంఘాల అభివృద్ధి కోసం రైతు సంఘాలకు,పాలు డైరీ,తదితర వాటికి వేర్వేరుగా అధికారులను నియమించారు. వీటన్నింటికి మండల స్థాయిలో పర్యవేక్షించడానికి జనరల్ అధికారిని నియమించారు.అయితే ఈ కార్యాలయం పరిధిలో విధులు నిర్వహించే అధికారులు క్షేత్రస్థాయిలో సిబ్బందికి పనులు అప్పగించి జిల్లా స్థాయి లో ఓ అధికారి ఆశీస్సులు,రాజకీయ ప్రాబల్యం ఉపయోగించి విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.జీడి నెల్లూరు నియోజకవర్గంలో ఓ మండలంలోని వెలుగు కార్యాలయంలో పనిచేసే ఎపియం రాజకీయ అండదండలు ఉపయోగించి జిల్లా స్థాయి అధికారులనే శాసిస్తున్నట్లు ఆశాఖలో సిబ్బంది చెప్పారు.డ్వాక్రా సంఘాల లోని మహిళల సమస్యలు పరిష్కరిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చెయ్యాల్సిన అధికారులు విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం పై పలువులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం. ఇదే విషయమై డీఆర్డీఏ ఎపిడి రవికుమార్ వివరణ కోరగా విచారణ చేపడతామని,తగుచర్యలు తీసుకుంటామని చెప్పారు.

పూరీ జగన్నాథ నృత్యోత్సవంలో
ప్రతిభ చూపిన గూడూరు విద్యార్థులు

విశాలాంధ్ర - గూడూరు : ఒరిస్సా రాష్ట్రంలోని పూరీ నగరంలో జరిగిన శ్రీ జగన్నాథ నృత్యోత్సవంలో గూడూరు శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. భారత్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ లోని పలు ప్రాంతాల నుంచి నృత్య కళాకారులు హాజరయ్యారు. గూడూరు శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు పిండి మల్లిక, వెంకయ్యల ఆధ్వర్యంలో విద్యార్థులు ఒడిస్సా రాష్ట్రంలోని పూరీకి వెళ్ళారు. ఆదివారం పూరీ నగరంలోని అన్నపూర్ణ రంగమాచా ఆడిటోరియంలో జరిగిన నృత్య పోటీలలో గూడూరు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అందుకు గాను భారత్ ఆర్ట్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు లలితా రావు చేతుల మీదుగా పిండి మల్లిక, వెంకయ్యలను ఘనంగా సత్కరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. శ్రీ శివలలిత భరత నాట్య కళాక్షేత్రం విద్యార్థులు గతంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రధాన నగరాలతో పాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో భరత నాట్య ప్రదర్శనలు ఇచ్చారు.అనంతరం శ్రీ పూరీ జగన్నాథ స్వామిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు.దేశ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తూ గూడూరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్న శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం విద్యార్థులను, వ్యవస్థాపకులు పిండి మల్లిక, వెంకయ్య లను పలువురు అభినందిస్తున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 25 సంవత్సరాల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు సతీష్బాబు,షఫీ, పాఠశాల హెచ్ఎం అరుణలకు శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల అనంతరం విద్యనభ్యసించిన పాఠశాల ఆవరణంలో కుటుంబ సభ్యులతో పాటు కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది. అప్పటిలో వారు చేసిన చిలిపి చేష్టలను గుర్తుంచుకుని, ఉపాధ్యాయులు కొట్టిన దెబ్బలు, తరగతి గదిలో తోటి విద్యార్థులతో కలిసి చేసి అల్లర్లను గుర్తు చేసుకుని పాఠశాల ఆవరణంలో చెట్టాపట్టాలు వేసుకుని కలయ దిరుగుతూ వారి కుటుంబ సభ్యులను స్నేహితులకు పరిచయం చేసుకున్నారు. ఎక్కడున్నావు. ఏం చేస్తున్నావు. భార్యపిల్లలు బాగున్నారా అంటూ కుశల ప్రశ్నలతో, ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చలపతిరావు, పుణ్యకోటి, దినకర్, గంగాధర్, విజయ్. యుగంధర్, జయప్రకాష్, శేఖర్, కోమల, మోహనాంబ, ఉష, చంద్ర, సుజాతలు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల రిషితారెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం సన్నిధి వీధిలో ఉన్న అంబిలి స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామికి వంకాయల సిద్ధులయ్య ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో పూజలు, అభిషేకం నిర్వహించి అన్నదానం చేశారు. అదేవిధంగా భారీ కేక్ కట్ చేసి స్వీట్లు కేకులు నిరుపేదలకు పంచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, గంగల పూడి హరి, భీమాల మునికృష్ణ, మునిరాజా యాదవ్, బాలాజీ రెడ్డి, గుత్తా విజయ్ కుమార్ నాయుడు, జీవన్ కుమార్, సుబ్బు, చిన్న, వాసు, రేణుకా దేవి, మల్లీశ్వరమ్మ, సుమతమ్మ, సునీతమ్మ, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

నందిమంగళంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు -దళితవాడని పరిశుభ్రత పర్యావరణ పాటిస్తున్నారు
పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ పరిధిలో నందిమంగళం దళితవాడలో గత 15 రోజులుగా అతిసారా సోకి దళితవాడలో ని ప్రజలు ప్రాణాలతో ముప్పు ఏర్పడిందని పురపాలక సంఘం అధికారుల వైద్య అధికారులు దృష్టికి ప్రజలు ప్రజా సంఘాలు వారికి తెలియచేసేటప్పటికీ స్పందించలేని అధికారులు ప్రాణం కోల్పోయిన 13 ఏళ్ల బాలిక భవ్య ప్రాణం కోల్పోయింది దినపత్రికల ద్వారా తమ గ్రామంలో ప్రజలు మెరుగైన వైద్య సదుపాయం కల్పించి ప్రాణాలు కాపాడండి అంటూ తెలియజేసినప్పటికీ మెడికల్ అధికారులు ప్రాణాలు కోల్పోతున్న దళిత బాలిక మొత్తానికి అధికారులు ఎన్నికలు కౌంటింగ్ అని చెప్పుతూ దళిత వాడలో నీటి సమస్యను కాలుష్యత నీరును శుభ్రం చేయటంలో బ్లీచింగ్ వేయటంలో అన్ని విధాల ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం భావ్య ప్రాణం కోల్పోవడం జరిగింది ఈ దినం పురపాలక సంఘ అధికారులు కమిషనర్ జిల్లా మెడికల్ అధికారి టిఎంహెచ్ఓ గ్రామాన్ని పరిశీలించి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఏర్పాట్లు జరిగింది నందిమంగళం దళితవాడ నుండి సహకారంతో 108 సహకారంతో వృద్ధురాలను పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు మరి కొంతమంది ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుంటున్నారు అధికారులు ఇంతటితో ఆపేయకుండా ఆరు రోజులు పాటు దళితవాడలోని రోగులను అబ్జర్వ్ ఉంచి వైద్య సదుపాయం కల్పిస్తూ ఉండాలి అప్పుడే అక్కడ ప్రజలకు అంతో ఇంతో న్యాయం చేసినట్లు అవుతుందని స్థానికంగా ప్రజలు కోరుకుంటున్నారు నందిమంగళం దళితవాడలోని ప్రజలకు మెరుగైన వైద్యం ఆరోగ్య సూచనలు తెలియజేస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను కోరుకుంటున్నారు ఈ సందర్భంగా బ్లీచింగ్ పరిశుభ్రత రకరకాల వంటి అవగాహనలు కల్పించారు అంతేకాకుండా త్రాగునీరు వేడి చేసి సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు మున్సిపల్ అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బాలాజీరెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నేత, శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పీఆర్వో బాలాజీరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. బాలాజీరెడ్డి జన్మదినం పురస్కరించుకుని శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ ఈ వేడుకల్లో పాల్గొని బాలాజీరెడ్డికి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు కేక్ తినిపించారు. బాలాజీరెడ్డికి పలువురు టీడీపీ నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు.

టీడీపీ ఘన విజయంతో నేతల సంబరాలు

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం తో ఆదివారం ఆపార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బాలబీబనపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి తదితరులు భారీ కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా బళ్ళ గ్రామంలో కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ మరియు ఫైరోజ్ లకు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఘన విజయం సాధించడం పట్ల రాష్ట్రంలో భారీ మెజార్టీతో అసెంబ్లీ సీట్లు మరియు పార్లమెంటు సీట్లలో విజయం సాధించిడం తో మండల పరిధిలోని బల్ల గ్రామంలో టిడిపి శ్రేణులు బాణసంచా పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కుప్పం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, ఫైరోజ్ తదితరులకు బళ్ళ గ్రామ తెలుగు దేశం పార్టీ మైనారిటీ నాయకులు దుశ్శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో మండల మైనార్టీ నాయకులు టైలర్ పటేల్, ఆదిల్ బాషా, నియాజ్ అహ్మద్ , మెకానిక్ చాంద్ బాషా, మరియు తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

ఎస్ వి వైద్య కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు
నిరంతర వైద్య విద్య కార్యక్రమం

విశాలాంధ్ర -తిరుపతి: శ్రీ వెంకటేశ్వర వైద్య కళాశాలలో జోనల్ నిరంతర వైద్య విద్య కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్. పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల కొరకు జోనల్ నిరంతర వైద్య విద్య కార్యక్రమం నేషనల్ మెడికల్ కమిషన్, మరియు రాష్ట్ర వైద్య విద్య సంచాలకుల ఆదేశాల మేరకు ఈ జోనల్ వైద్య విద్య కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఇందులో కుప్పం నుండి పి ఈ ఎస్. వైద్య కళాశాల,కడప నుండి ఫాతిమా వైద్య కళాశాల, చిత్తూరు నుండి అపోలో వైద్య కళాశాలలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్. పి . ఏ . చంద్రశేఖరన్ మాట్లాడుతూ ప్రసూతి విభాగ పీజీ వైద్య విద్యార్థులు కు ఇలాంటి నిరంతర వైద్య విద్య కార్యక్రమం పాల్గొనడం వలన గర్భం దాల్చిన స్త్రీలకు, ప్రసవించే సమయంలో కలుగుతున్న పలు ఇబ్బందులను, గురించి తెలుసుకొని వారికి అందించవలసిన మెరుగైన వైద్యం గురించి, ఇందులో చర్చ సమావేశము నిర్వహించినారు.అందుకు కావలసిన నైపుణ్యాన్ని పలు వైద్య కళాశాల నుంచి వచ్చిన పీజీ వైద్య విద్యార్థులు, ప్రసూతి విభాగ వైద్యులు సూచనలు సందేహాలను నివృత్తించుకొని, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి నిరంతర వైద్య విద్య కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారధి రెడ్డి, ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ ప్రమీలదేవి , ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ (పరిపాలన) , డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సత్యనారాయణ మూర్తి అకాడమిక్ (పోస్ట్ గ్రాడ్యుయేట్స్) మరియు డాక్టర్ సాయి వైద్యులు , వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి విజయోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర - పాకాల : సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి కేంద్రంలో రాష్ట్రంలో ఘన విజయం సాధించి అధికారంలోకి రావడంతో పాటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో పాకాల మండలంలోని టిడిపి , జనసేన నాయకులు, కార్యకర్తలు దామల చెరువులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కుక్కల పల్లె సమీపంలో గల ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి కుక్కలపల్లి , మ్యాంగో నగర్ మీదుగా హై స్కూల్ గేట్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టిడిపి , జనసేన జెండాలు చేతబట్టి రంగులు చల్లుకుంటూ ,టపాకాయలు పేలుస్తూ చంద్రబాబు, పవన్ ,పులివర్తి నాని నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్టీయూ ఆవిర్భావ వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం :ఎస్టీయూ 78వ ఆవిర్భవ వేడుకలు కార్వేటినగరం ఎంపీపీ ఎస్ నందు ఘనంగా జరిగింది. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రానికి పూర్వమే నిజాం ప్రభుత్వ కాలంలో ఏర్పడిన ఎస్టియు సంఘం ఉద్యమాలే ఊపిరిగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా, న్యాయబద్ధమైన సమస్యలపై పోరాటాలలో మొనగాడి సంఘంగా వెలుగొందుతూ నేడు 78వ వసంతోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ,ఎస్టీయూ వ్యవస్థాపకులు వీణ విజయరామరాజు, ముగ్ధం మొహిద్దిన్ సేవలు మరువలేనివని తెలియజేశారు. ఎస్టీయూ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు డంకా హమీద్ భాషా మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని తెలియజేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 117 మరియు 128 జీవోల ను రద్దు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సర్దార్, ఆటుకారు చంద్రశేఖర్, నాగేంద్ర రాజు మండల అధ్యక్షులు దేవయ్య, నాయకులు శివాజీ ,యుగంధర్ పయని,రఘురామకృష్ణమరాజు, లక్ష్మీపతి, వాసు తదితరులు పాల్గొన్నారు.

రామోజీరావుకు టిడిపి నాయకులు నివాళులు

విశాలాంధ్ర–గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం గ్రామంలో అక్షర యోధుడు ఈనాడు సంస్థల అధినేత రామోజీరావుకు పలువురు టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం తూగుండ్రం గ్రామం బస్టాండ్ కూడలిలో ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు టీఎన్టీయుసీ అధికార ప్రతినిధి జీవరత్నం, తూగుండ్రం టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు నీరజాక్షులురెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్, నాయకులు శ్రీనివాసులు శెట్టి, రాఘవేంద్ర, సంపత్, దినేష్, కమల్, విమల్ పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మిట్ట గంగమ్మ జాతరను ఘనంగా జరుపుకుందాం

- మొక్కల చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ సోదరి శక్తి స్వరూపిణి శ్రీ మిట్ట గంగమ్మ ఆదిపరాశక్తిగా కొలువై చంద్రగిరి గ్రామ పరాశక్తులలో ప్రధమ దేవతగా నిలిచి శ్రీ శక్తి లింగేశ్వర స్వామి ప్రాణేశ్వరిగా పూజల అందుకుంటూ చంద్రగిరిలో ఎంతో విశేషంగా జరిగే గంగ జాతరకు శ్రీ మిట్ట గంగమ్మకు ప్రధమ తాంబూలాలను అందించి అక్కడి నుంచే చంద్రగిరి జాతరకు శ్రీకారం చుట్టడం ఆనవాయితీ. భక్తులను కాపాడుతూ వారి కోర్కెలను తీర్చుతూ విరాజల్లుతున్న శ్రీ మిట్ట గంగమ్మ జాతర ను ప్రజలందరి భాగస్వామ్యంతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. రామిరెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు సుకన్య శ్రీనివాసులు 11.06.24 వ తేదీ మంగళవారం ఉభయదాతలుగా ఉదయం కొడిస్తంభం పూజ, రాత్రి చాటింపు తో ప్రారంభమయ్యే ఈ జాతర వారం రోజులు భక్తులు వివిధ వేషధారణలతో మొక్కులు చెల్లిస్తూ 18.06.24 వ తేదీ మంగళవారం సాయంత్రం పేరంటాల వేషం, రాత్రి విశ్వరూప దర్శనం (అమ్మవారి చెంప నరుకుట) కార్యక్రమంతో జాతర ఉత్సవాలు ముగియనున్నట్లు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 12.06.24 వ తేదీ బుధవారం ఉదయం అభిషేకం సాయంత్రం బైరాగి వేషం, 13.06.24 వ తేదీ గురువారం ఉదయం అభిషేకం సాయంత్రం బండవేశం, 14.06.24 వ తేదీ శు క్రవారం ఉదయం అభిషేకం వార్షిక వేప చెట్టు పూజ సాయంత్రం దొరవేశం, 15.06.24 వ తేదీ శనివారం ఉదయం అభిషేకం సాయంత్రం తోటి వేషం, 16.06.24 వ తేదీ ఉదయం అభిషేకం సాయంత్రం మాంతంగి వేషం రాత్రి అగ్నిగుండం నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. 17.06.24 తేదీ సోమవారం ఉదయం సున్నపు కుండల వేషం అనంతరం పసుపు నీళ్ల అభిషేకం, శ్రీ పొలిమేర దేవత అంకాలమ్మ మరియు గ్రామ దేవత మూలస్థానం ఎల్లమ్మ దేవతలకు జాతర ఆహ్వాన సారె సమర్పించునున్నట్లు ఆయన పేర్కొన్నారు. 18.06.24 వ తేదీ రాత్రి అద్భుతమైన కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. ఆలయ ధర్మకర్త అయిన తన ఇంటి నుండి విశేష అమ్మగారి సారె సమర్పణ, తొలి హారతి తొలి పూజ నిర్వహిస్తామన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10:30 గంటలకు మహిళలచే లలిత సహస్రపామ సనాయణం, రాత్రి 7 గంటలకు గురుస్వామి రెడ్డి బృందంచే భజన కార్యక్రమం, ప్రతి అమావాస్య రోజున అమ్మవారికి దేవి ఖడ్గాల సహిత దుర్గా హెూమం నిర్వహిస్తామని ప్రతి మంగళ శుక్ర ఆదివారము రోజుల్లో అభిషేకం నిర్వహించబడుతుందన్నారు. అభిషేకం చేయదలచిన భక్తులు 116 రూపాయలు చెల్లించి పూజా సామాగ్రి భక్తులే తెచ్చుకోవాలని పేర్కొన్నారు. ఆలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నందున భక్తులు విరివిగా విరాళాలు ఇచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

చినుకు పడితే చిత్తడే

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణపరిధిలో చిన్నపాటి వర్షానికి రోడ్లు జలమయం అవుతున్నాయి. ఆదివారం సాయంత్రం నాయుడుపేట పట్టణంలో ఈదురు గాలులతో కూడిన వర్షపు జల్లులు కురిసాయి.చిరుజల్లులకే పట్టణంలోని రోడ్లన్నీ చిత్తడి చెత్తడిగా మారిపోయాయి. పట్టణపరిధిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కు సంబంధించిన పనులు ఎక్కడివి అక్కడే ఆపివేసి కాంట్రాక్టర్ పత్తాలేకుండా పారిపోయి నెలలు గడిచి పోయాయి.మరోవైపు ఇంటింటికి గ్యాస్ కనెక్షన్ కు సంబంధించిన పనులు జోరుగా కొనసాగుతున్నాయి.గ్యాస్ కనెక్షన్ల కొరకు ప్రతి వీధిని ఎక్కడకక్కడ తవ్వేసి,సిమెంట్ రోడ్లను కాస్త మట్టి రోడ్లుగా మార్చేసి ఉన్నారు. కమిషనర్ జనార్ధన్ రెడ్డి గ్యాస్ కనెక్షన్ కంపెనీకి సంబంధించిన నిర్వాహకులను, తవ్విన గుంటలను వెంటనే పూడ్చి వేసి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించి ఉన్నారు.సదరు కంపెనీ వారు, కమిషనర్ ఆదేశాలను ఖాతరు చేయడం లేదు.ప్రభుత్వం మారి కొత్త ప్రభుత్వం కొలువుదీరాక,తమ కష్టాలు,తీరుతాయన్న ఆశతో నాయుడుపేట ప్రజలు ఎదురుచూస్తున్నారు.

ప్రజల కోసమే జీవితాన్ని ధారబోసిన వ్యక్తి ముద్దుకృష్ణమనాయుడు

-పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య

విశాలాంధ్ర–పుత్తూరు టౌన్ : ప్రజల కోసమే తన జీవితాన్ని ధారబోసిన వ్యక్తి ముద్దుకృష్ణమ నాయుడు అని పుత్తూరు రూరల్ క్లస్టర్ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలం తొర్రూరు గ్రామంలో నిర్వహించిన నిర్వహించిన ముద్దుకృష్ణమనాయుడు 77వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు ఈ సందర్భంగా మాధవయ్య మాట్లాడుతూ తనను నమ్ముకున్న ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడినవ్యక్తిముద్దుకృష్ణమనాయుడని కొనియాడారు పుత్తూరు, నగరి నియోజకవర్గాలలో ఏడుసార్లు పోటీ చేసి ఆరుసార్లు గెలిచిన ఏకైక వ్యక్తి ముద్దుకృష్ణమనాయుడు అని తెలిపారు ఆయన వల్ల ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయని వివరించారు.నేడు ఆయన బాటలో ఆయన తనయుడు గాలి భాను ప్రకాష్ కనీవినీ ఎరుగని రీతిలో 45 వేల మెజారిటీ సాధించి ప్రజానేతకు తగ్గవారసుడనినిరూపించుకున్నాడన్నారు ఈ కార్యక్రమంలో పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు డి రవికుమార్, ప్రధాన కార్యదర్శి ఏ బాలాజీ మరియు రూరల్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, ముద్దన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్‌కు ప్రతిష్టాత్మకమైన థాయ్‌లాండ్

ఫిజిక్స్ అసోసియేషన్‌లో గౌరవ జీవిత సభ్యత్వం

విశాలాంధ్ర–తిరుపతి: యస్వీయూ భౌతిక శాస్త్ర విభాగ విశ్రాంతాచార్యులు ప్రొఫెసర్ సి.కె.జయశంకర్ థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ ద్వారా ప్రతిష్టాత్మకమైన గుర్తింపు పొందారు. వీరు ఏషియన్ ఫిజిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉన్న థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్‌లో గౌరవ జీవిత సభ్యునిగా చేరాడు. థాయిలాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం సియామ్ ఫిజిక్స్ కాంగ్రెస్ ని నిర్వహిస్తుంది, ఇది థాయిలాండ్‌లో ఫిజిక్స్ పరిశోధనలో నాణ్యత,ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన వార్షిక అంతర్జాతీయ సమావేశం.జూన్ 5–7 తేదీల్లో థాయ్ లాండ్ లో 19వ ఫిజిక్స్ కాంగ్రెస్- 2024. “ఫిజిక్స్ బియాండ్ బౌండరీస్:ఇంటర్ డిసిప్లినరీ ఇన్‌సైట్స్ ఫర్ ఎ మారుతున్న పదం” అనే అంశంపై జరిగింది. ఈ సందర్భంగా, ప్రారంభోత్సవానికి వచ్చిన అధ్యక్షులు గౌరవంగా “రాయల్ గ్రేస్ ఆఫ్ హర్ రాయల్ హైనెస్ ప్రిన్సెస్ మహా చక్రి సిరింధోర్న్” అందుకున్నారు.ఈ సదస్సు 10 విభిన్న రంగాలపై దృష్టి సారించింది. ప్రపంచవ్యాప్తంగా 600 మందికి పైగా ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని తమ పరిశోధన కార్యకలాపాలను పంచుకున్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆహ్వాన ప్రసంగాన్ని అందించి,సెషన్‌కు అధ్యక్షత వహించారు.కాన్ఫరెన్స్ ముగింపు సెషన్‌లో, “థాయిలాండ్ ఫిజిక్స్అసోసియేషన్” తమ థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ గౌరవ జీవిత సభ్యునిగా ప్రొఫెసర్ సి.కె.జయశంకర్‌ను స్వాగతించింది. సామాజిక అనువర్తనాల కోసం గ్లాస్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో థాయిలాండ్ పరిశోధనా సమూహాలతో కలసి పనిచేస్తున్నందుకు, అంతర్జాతీయంగా ఫోటోనిక్స్‌లో అధిక నాణ్యత పరిశోధన కనబరుస్తున్నందుకు గౌరవ జీవిత సభ్యునిగా ఎంపిక చేసుకుంది. ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఆచార్య జయశంకర్ కావడం గమనార్హం.థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ కు చెందిన ఆచార్య విసాను పెచరపా, కింగ్ మోంగ్‌కుట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,లడ్‌క్రాబాంగ్ ,ఆచార్య జక్రాపాంగ్ కైవ్‌ఖావో, నఖోన్ పాతోమ్ రాజాభట్ విశ్వవిద్యాలయం, థాయిలాండ్ కలసి ఈ సభ్యత్వాన్ని అందించారు.

మండలంలో కూటమి కార్యకర్తల ర్యాలీ

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో కటమి నాయకులు నరేంద్ర మోడీ మూడవ సారి భారతదేశ ప్రధాన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంలో పుంగనూరు నియోజకవర్గం సోమల మండలంలో భారతీయ జనతా పార్టీ మరియు ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో ర్యాలీ మరియు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు తెలుగు దేశం పార్టీ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని నరేంద్ర మోడీ కి అందరూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అదేవిధంగా సోమల మండలం నుండి కమ్మపల్లి వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మరియు జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో యల్లంపాటి లుకేష్ ప్రతిభ

విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు ఆదివారం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ డ్ ఫలితాల్లో శ్రీకాళహస్తికి చెందిన యల్లంపాటి సుబ్రహ్మణ్యం, సుమతి దంపతుల కుమారుడు యల్లంపాటి లుకేష్ విశేష ప్రతిభ కనబరిచాడు. యల్లంపాటి లుకేష్ కు జాతీయ స్థాయిలో ఎస్సీ విభాగంలో 1,280వ ర్యాంకు లభించింది. ఇతడు ప్రాథమిక, హైస్కూల్ విద్యను శ్రీకాళహస్తిలో అభ్యసించాడు. ఇంటర్మీడియట్ నెల్లూరు నగరంలోని నారాయణ జూనియర్ కళాశాలలో అభ్యసించాడు. ఇంటర్మీడియట్‌లో కూడా లుకేష్ ఉత్తమ మార్కులు సాధించాడు. జేఈఈ అడ్వాన్స్ డ్ లో ఉత్తమ ర్యాంకు సాధించిన యల్లంపాటి లుకేష ను పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు. లుకేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

థామస్ , దగ్గుమళ్ళ గెలవడంతో
చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: టిడిపి ఎమ్మెల్యే థామస్, పార్లమెంటు సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావులు అత్యధిక మెజారిటీతో విజయం సాధించారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం దళితవాడ చర్చిలో ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే డాక్టర్ థామస్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు భారీ మెజార్టీతో విజయం సాధించినందుకు గాను టి ఎన్ టి యు సి అధికార ప్రతినిధి జీవరత్నం ఆధ్వర్యంలో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి , అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి శస్త్ర చికిత్సకు 38 మంది ఎంపిక

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి : మండల కేంద్రం లోని జడ్ పి హైస్కూల్ నందు చెన్నె శంకర్ నేత్రాలయ మరియు మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం ఆదివారం జరిగింది..ఈ చికిత్సా శిబిరం నకు మండలం లోని ప్రజలు 78మంది హాజరయినారు.కంటి శస్త్ర చికిత్సకు 38మంది ఎంపికయినారు వారికి ప్రఖ్యాతి గాంచిన చెన్నె శంకర నేత్రాలయ హాస్పిటల్ నందుఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతుంది. వీరందరికి ఉచిత ప్రయాణం ,భోజనం,వసతి,మందులు అందజేయడం జరుగుతుంది. శస్త్ర చికిత్స లకు ఎంపికైన వారికి వారి సహాయకులకు మధ్యాహ్న భోజనం ,తాగునీరు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో శంకర నేత్రాలయడా,మురళి క్రిష్ణడా,శ్రీనివాసులు, చంద్ర,చిన్నప్ప , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన నాయకుడు రమణ జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర – పుంగనూరు:-పట్టణంలోని ప్రజలకు సుపరిచితుడు అందరి ఆప్తమిత్రుడు ప్రజా మనిషి జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ జన్మదిన వేడుకలను జనసేన పుంగనూరు రూరల్ అధ్యక్షులు విరుపాక్ష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందస్తుగా బాణసంచలు పేలుస్తూ భారీ కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు ఒకరికొకరు తినిపించుకుని నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జనసేన రూరల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడే నేత ప్రజా సమస్యల పట్ల పోరాటం చేసే నేత జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసే నేత పగడాల రమణ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ స్థాయిలో వచ్చి ఆయనను ఆశీర్వదించడం శుభ పరిణామం అన్నారు రాబోయే రోజుల్లో ఆయన మరింత ఉన్నత పదవులు పొందాలని కోరుకుంటూ ఆ దేవదేవుని ఆశీస్సులతో ఆయన ముందుకు వెళ్లాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు హరినాయక్ బాలాజీ నాయక్ శ్రీనివాసులు చంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన దుర్యోధన వధ

విశాలాంధ్ర – కార్వేటినగరం: కొల్లాగుంటలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ, ధర్మరాజులస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం దుర్యోధన వధ ఘట్టం అట్టహాసంగా జరిగింది. ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టి భక్తులకు సర్వదర్శనం కల్పించారు, మధ్యాహ్నం భాగవతారిణి ఉషారాణి హరికథా కాలక్షేపాన్ని కనులకు కట్టినట్లు ఆలపించారు. మధ్యాహ్నం శ్రీవెంకటేశ్వర నాట్య కళామండలి ఆధ్వర్యంలో దుర్యోధన వధ ఘట్టాన్ని ప్రదర్శించారు. దుర్యోధనుని భీమసేనుడు గంగ మడుగు నుండి తీసుకొచ్చే ఘట్టం చూపరులను విశేషంగా ఆకట్టుకొంది. దుర్యోధన పాత్రదారుడు ఆలపించిన పద్యాలు పలువురిని కంటతడిపెట్టించింది.దుర్యోధన వధ ఘట్టానికి కొల్లాగుంట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పట్నం కాంతమ్మ, ఆర్ముగరెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, జ్యోతి ఉభయదారులుగా వ్యవహరించారు. అలాగే – భక్తి శ్రద్దలతో అగ్ని గుండ ప్రవేశం వార్షిక మహా భారత బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి అగ్నిగుండ ప్రవేశం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కంకణాలు ధరించిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పసుపు వస్త్రాలు ధరించి, వేపాకులు చేతపట్టి అమ్మవారి విగ్రహంతో పాటు గోవిందనామాలను స్మరిస్తూ అగ్నిగుండ ప్రవేశం చేశారు. మొక్కులున్న మహిళా భక్తులు అమ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమానికి శాంతి తులసీరామ్ కుటుంబ సభ్యులు ఉదయ దారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, కమిటీ మెంబర్లు, గ్రామస్తులు, భక్తులు పలువురు పాల్గొన్నారు. –బాణ సంచ వేడుకలు మహా భారత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొల్లాగుంట గ్రామానికి చెందిన దొరస్వామిరెడ్డి, దనమ్మ ధ్వర్యంలో బాణసంచ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

గంగమ్మ సేవలో టిడిపి మండల అధ్యక్షుడు

విశాలాంధ్ర – చౌడేపల్లి : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు ఆయనను ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానం పలికి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు.అనంతరం శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్ రాజు బోయకొండ సుబ్బు ఆమినిగుంట శంకర చారాల మంజునాథరెడ్డి డీజిల్ మధు అర్జున్ పరమేష్ కృష్ణారెడ్డి నాగరాజు రెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావుకి సంతాపం

విశాలాంధ్ర – చౌడేపల్లి : అక్షర యోధుడు రామోజీరావు మృతికి చౌడేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు స్థానిక బస్టాండ్ నందు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతి అక్షరం సమాజ హితం కోసం అహర్నిశలు శ్రమించిన రామోజీరావు నేటి జర్నలిజానికి ఆదర్శప్రా యుడని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పుత్తూరులో ఘనంగా ముద్దన్న 77వ జయంతి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తండ్రి, మాజీ మంత్రి దివంగత నేత గాలి ముద్దుకృష్ణమ నాయుడు 77వ జయంతికి ఘన నివాళులుల అనంతరం గాలి ముద్దుకృష్ణ నాయుడు విశేష సేవలను పత్రికా విలేకరి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి జీవరత్న నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

లఘు చిత్రం షూటింగ్ ప్రారంభం

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : శీలోక్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శీలా లోకనాథన్ నిర్మిస్తున్న “ హే సిరి అలా వెళ్లకే వెబ్ సిరీస్ చిత్రం ఆదివారం మానస సరోవర్ హోటల్ వద్ద ఘనంగా ప్రారంభమైంది. ఈ వెబ్ సీరీస్ కు సంబంధించి వివరాలను తెలియజేశారు.రచయిత భరత్, దర్శకులు క్రిస్టోఫర్ మాట్లాడుతూ ఇది ఒక ప్రేమ కథ చిత్రం, ప్రేమ అనేది వయస్సుకు సంబంధించిందే కాదు,మనస్సుకు సంబంధించింది అనే విభిన్నమైన, కథాంశంతో సాగుతుందన్నారు. ఇందులో హాస్యం, భావోద్వేగాలతో కూడిన సన్నివేశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పెంచుతాయని తెలిపారు.ఇందులో హీరోగా సాయి,హీరోయిన్ గా శీలా లోకనాథన్, ఇతర ముఖ్యపాత్రల్లో మోనికా రాజ్,కామెడి శాస్త్రి, వినుకొండ రవి,సుభాష్ చంద్రబోస్, గుర్రప్ప నాయుడు,భరణి కుమార్, బేబీ అభిజ్ఞ,శోధన నటిస్తుండగా రచన భరత్,జి9 ఫిలిం ఫ్యాక్టరీ చిత్ర నిర్మాణ సంస్థ సహాయ సహకారాలతో ఈ సినిమా 32రోజుల్లో తిరుపతి పరిసర ప్రాంతంలో జరుగుతుందని దర్శకులు, ఎడిటర్, క్రిస్టోఫర్ చెప్పారు.

మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర – సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలో రక్త దాన మాసోత్సవాలు పురస్కరించుకొని సూళ్లూరుపేట సేవా సమాఖ్య ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ నెల్లూరు సహకారం తో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు, ఎండా కాలం తీవ్ర రక్త కొరత కారణంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరం కు విశేష ఆదరణ అందించారు.50 మంది రక్త దాతలు స్వచ్ఛంధ రక్త దాన శిబిరం లో పాల్గొన్నారు,ముఖ్యంగా 20 మంది నూతన యువ రక్త దాతలు స్వచ్ఛందమూగ పాల్గొనడం స్ఫూర్తి దాయకం అని శిబిర నిర్వాహకులు షేక్.ఉస్మాన్ బాషా తెలిపారు,ఈ శిబిరం లో ప్రేరేపకులకు సత్కరించారు,రెడ్ క్రాస్ మోటివేటర్ మధు సుధన్ రావు ,వివిధ స్వచ్ఛంద సంస్థ ల ప్రతినిధులు పాల్గొన్నారు. దాత లకు సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో శర్మ పాల్గొన్నారు.

కాణిపాకంలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర -చిత్తూరు : కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వేసవి సెలవులు ముగిసిన నేపథ్యంలో ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. సుమారు స్వామివారి దర్శనానికి నాలుగు గంటలు సమయం పట్టింది. వృద్ధులు చిన్నపిల్లల తల్లులకు ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు తల్లి రావడంతో క్యూలైన్‌లో ఎలాంటి తొక్కిస లాట జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేశారు. భక్తులకు ఆలయ అధికారులు క్యూ లైన్ లో మంచినీరు మజ్జిగ అందజేశారు.

రామోజీరావు పార్థివదేహానికి ఎమ్మెల్సీ కంచర్ల నివాళి

విశాలాంధ్ర-కుప్పం : రామోజీ గ్రూపు సంస్థల అధినేత రామోజీ రావు పార్థివదేహానికి నివాళులర్పించినట్లు కుప్పం టీడీపీ పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. రామోజీరావు ప్రజా సేవలు మరువలేనివి అని, ప్రజా చైతన్యం కోసం చేసిన విప్లవాత్మక మైన మార్పుల కృషి మరువలేనిది అని, సినీ రంగాంలోనూ ఆయన ఎందరో గొప్ప కళాకారుల ఎదుగుదల కు కారకులని అన్నారు.

పుత్తూరులో ఘనంగా ముద్దన్న 77వ జయంతి

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తండ్రి, మాజీ మంత్రి, దివంగత నేత గాలి ముద్దు కృష్ణమ నాయుడు 77వ జయంతిలి కి ఘన నివాళులుల అనంతరం గాలి ముద్దుకృష్ణ నాయుడు విశేష సేవలను పత్రికా విలేకరి సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గాలి జీవరత్న నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

మోదీ ప్రమాణస్వీకారం.. భాజపా సంబరాలు.

చిట్టమూరు- విశాలాంధ్ర : భారతదేశ ప్రధాన మంత్రిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చిట్టమూరు మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వంకా రమణయ్య,ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్,వెంకటసుబ్బా రెడ్డి,గోపాల్ రెడ్డి,మేనకూరు రామయ్య, రమణయ్య, మణి, నాయకులు పాల్గొన్నారు.

శ్రీహనుమాన్ శోభాయాత్ర ర్యాలీ

విశాలాంధ్ర-సూళ్లూరుపేట : విశ్వహిందూ పరిషత్ సూళ్లూరుపేట ప్రఖండ ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ శోభా యాత్ర బైక్ ర్యాలీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు జరిగింది .ఈ కార్యక్రమం శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయం వద్ద హనుమాన్ చాలీసా పారాయణము తదనంతరం శ్రీ రామాలయం బ్రాహ్మణ వీధి నుండి శ్రీ హనుమాన్ శోభా యాత్ర ప్రారంభమై సూళ్లూరుపేట పురవీధులలో యాత్ర ఎంతో వైభవంగా జరిగింది. శోభాయాత్ర చివరగా శ్రీ షిరిడి సాయిబాబా మందిరం సాయి నగర్ వద్ద ముగిసింది. ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు శ్రీ మురళి రెడ్డి , ఉపాధ్యక్షులు శ్రీ కమ్మి రెడ్డి , జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుంకర ప్రతిమ , ఏ రాసి గోపిక , కృష్ణారెడ్డి, ఉష, నరేష్ శివప్రసాద్ రెడ్డి ,నారాయణరెడ్డి దేవేందర్ రెడ్డి అనేకమంది మహిళలు పాల్గొన్నారు మరియు విహెచ్ పి, ఎబివిపి, భజరంగ్ దళ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడోసారి భారత దేశ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : నగిరి నియోజవర్గం బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు యం. నిషీధ రాజు ఆదేశాల మేరకు పుత్తూరు మండలం లో ఆదివారం బిజెపి పార్టీ కార్యాలయం నుండి బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ గా బయలుదేరి మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ ఈరోజు సాయంత్రం ప్రధానిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ పుత్తూరు అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ గా వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు ఇందులో భాగంగా గెట్ పుత్తూరు తూర్లో కూడా టపాకాయలు పేల్చి , సంతోష వ్యక్తం చేశారు నగిరి నియోజకవర్గ పుత్తూరు మండల నాయకులు పాల్గొన్నారు బిజెపి పుత్తూరు మండలం అధ్యక్షుడు శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజానాయకుడు సామాన్య ప్రజల సమస్యలు తీర్చడానికి వారి సంక్షేమానికి తన జీవితం అంకితం చేశారు కాబట్టి మూడో పర్యాయం కూడా ప్రధానమంత్రి పదవుని ప్రజలు అందించడం జరిగినది ప్రజల తరఫున ప్రధాని మోడీ నగిరి నియోజవర్గం తరపున పుత్తూరు మండలం నాయకులు శుభాకాంక్షలు.తెలియపరుస్తున్నాము ,ఆంధ్ర రాష్ట్ర కూటమి తెలుగుదేశం జనసేన బిజెపి అభ్యర్థి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న నారా చంద్రబాబునాయుడు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం, మరియు నగిరి నియోజవర్గం కూటమి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ అత్యధిక మెజార్టీతో విజయం అందించిన ప్రజలకు ధన్యవాదములు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమానికి బిజెపి పుత్తూరు మండల అధ్యక్షుడు శ్రీధర్, చిత్తూరు జిల్లా ఓబీసీ కార్యదర్శి శంకర్ ,ఉపాధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శిలు మునస్వామి, గణేష్, పుత్తూరు మండలం ఓబిసి అధ్యక్షుడు హరి, అధ్యక్షులు ప్రకాష్, కిషోర్, కార్యదర్శి గోపి, సీనియర్ నాయకులు భక్తవత్సలం, శ్రీనివాసులు వెంకట్రాయలు, కార్తీక్, యువ మోర్చా నాయకులు సుధాకర్, మోహన్, జై రామ్, కనకయ్య, బాబు, గణేష్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

2019 యమ్మీ యాక్టిను రద్దు చేయాలి :సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని సిఐటీయు కార్యాలయంలో పుత్తూరు లారీ డ్రైవర్ స్ యూనియన్ సమావేశం ప్రశాంత్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత డ్రైవర్లకు ఉరుతాడైన మోటర్ వెహికల్ చట్టాన్ని సవరించి 2019 మోటరు వెహికల్ చట్టాన్ని తీసుకొచ్చి డ్రైవర్ల జీవితాలతో చలగాటమాడుతున్నారని ఆరోపించారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సవరణ చేసిన మోటర్ల వెహికల్ చట్టాన్ని రద్దుచేసి డ్రైవల్ను ఆదుకోవాలని కోరారు . కొత్తగా వచ్చే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డ్రైవర్ల పైన ఒత్తిడి లేకుండా వారికి రక్షణ కల్పించాలని వారి కుటుంబం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు 2019 మోటార్ వెహికల్ చట్టాన్ని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి డ్రైవర్లకు అండగా నిలబడాలని అదేవిధంగా పెట్రోల్ డీజిల్ ధరలను జిఎస్టి పరిధిలోకి చేర్చాలని అన్నారు డ్రైవర్ల అందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో పుత్తూరు డ్రైవర్ యూనియన్ నాయకులు ప్రశాంత్, కృష్ణయ్య, శివశంకర్ ప్రసాద్, మనోహర్, వేలు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ విద్వేషాలు లేని పాలన ఉంటుంది

తెదేపాకు అండగా నిలిచిన ప్రజానీకానికి కృతజ్ఞతలు:గణపర్తి కిషోర్ నాయుడు

విశాలాంధ్ర - చిట్టమూరు : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ విద్వేషాలు లేని పాలన ఉంటుందని ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు తెలిపారు.రాష్ట్రంలో కూటమి, గూడూరులో పాశిం సునీల్ కుమార్ ఘన విజయం సాధించడంపై ఆదివారం పార్టీ చిట్టమూరు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి, పాసిం సునీల్ కుమార్ విజయానికి అండగా నిలిచిన నాయకత్వానికి,ప్రజానీకానికి,ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో అభివృద్ధే అజెండాగా విద్వేషాలు లేని పాలన కొనసాగుతుందన్నారు. వైయస్సార్సీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగెత్తి,నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచి,గూడూరు ఎమ్మెల్యేగా పాశిం సునీల్ కుమార్ కు చిట్టమూరు మండలం నుండి మెజార్టీ కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో నాయకులు మొక్కవోని ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణతో క్యాడర్లో మనోధైర్యం నిలిపి, ఇంటింటికి వెళ్లి కష్టపడి పని చేయడంతోనే మెజారిటీ సాధించారన్న ఆయన వేరే పార్టీ నాయకుల అవసరం లేదని స్పష్టం చేశారు.తెలుగుదేశం కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడుకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని వడ్డీ కండ్రికల్లో మొట్టమొదటగా అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు.అదేవిధంగా మండలంలోని గుణపాడు,మన్నెమాల తదితర పంచాయతీల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.ఈనెల 12వ తేదీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా చిట్టమూరు పార్టీ కార్యాలయ ఆవరణంలో ప్రత్యక్ష ప్రసారం కోసం భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి,అన్నదాన కార్యక్రమాలు,విజయోత్సవ ర్యాలీ, బాణాసంచా వేడుకలను నిర్వహించనున్నట్లు కూడా తెలిపిన ఆయన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సునీల్ రెడ్డి,జనార్ధన్ రెడ్డి,గుండుబోయిన కస్తూరయ్య,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి, దొడ్డగ వెంకటరమణయ్య,గుంపర్ల శ్రీనివాసులు ,అంకయ్య మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఐక్యతతో దాడులను అడ్డుకుందాం..!

- పార్టీ నేతలు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి సూచన

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :"అధికారం వచ్చిందన్న సంతోషంతో తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులపై చేస్తున్న దాడులను ఐక్యతతో ఎదుర్కొందామని మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సూచించారు. తిరుపతి రూరల్ మండలం పుదిపట్ల గ్రామంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు ఒంటరిగా కనిపిస్తే చాలు ముఖాలకు గుడ్డ కట్టుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇనుప రాడ్లతో దాడులు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో రాజకీయ కక్షలు వల్ల జనం భయభ్రాంతులకు గురయ్యే అవకాశం ఉందని,గత ఐదేళ్లలో అధికారం ఉన్నా తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను గౌరవంగా చూశామన్నారు.ప్రజలు మీకు ఇచ్చిన అధికారాన్ని పది మందికి మంచి చేసేందుకు ఉపయోగించాలే తప్ప ప్రత్యర్థి పార్టీ వారిపై దాడులు చేయడానికి కాదన్నారు.చంద్రగిరి చరిత్రలో ఇలాంటి దారుణాలు ఎప్పుడూ జరగలేదన్నారు.తనను నమ్మిన పార్టీ కార్యకర్తలను ప్రాణాలు పణంగా పెట్టి అయినా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.దాడులకు ప్రతి దాడి చేయడం పరిష్కారం కాదని, ఐక్యతతో దాడులను ఎదురించ వచ్చన్నారు. ప్రత్యర్థి పార్టీ కార్యకర్తలను, నాయకులనే కాదు ప్రభుత్వ ఆస్తులను సైతం ధ్వంసం చేస్తున్నారని శిలాఫలకాలు, సూచిక బోర్డులు, సిమెంటు బల్లలు, రచ్చబండలు పగులగొడుతూ భయానక వాతావరణం సృష్టించడం ఎంత వరకు న్యాయమో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.చంద్రగిరి చరిత్రలో ఇలా ఎన్నడూ జరగలేదని చంద్రగిరి నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్యేలుగా సేవలు అందించిన మీసాల వెంకటరామానాయుడు,నారా రామ్మూర్తి నాయుడు, గల్లా అరుణకుమారి వంటి వారు ఎవ్వరు కూడా ఓటమి తరువాత ఇంతటి దారుణాలకు పాల్పడలేదన్నారు.ఇప్పుడు మాత్రమే ఎందుకు జరుగుతుందో ప్రజలు గుర్తించాలన్నారు.ఈ దాడులను ఆపకుంటే ఎంతవరకైనా పోరాడుతానని, అవసరమైతే రోడ్డెక్కి ఆందోళనలు, ఆమరణ నీరాహార దీక్షలు చేపడతానని హెచ్చరించారు. పార్టీ క్యాడర్ తో మోహిత్ రెడ్డి మమేకం తిరుపతి రూరల్, చంద్రగిరి మండలంలో జరిగిన పార్టీ నేతల సమావేశంలో మాజీ తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మమేకమై కష్టపడిన క్యాడర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో ఓటమి చవిచూసినా ఎంతో మంది పార్టీ నేతలు,కార్యకర్తలు తన విజయం కోసం పరితపించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇకపై కూడా కలసి మెలసి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం అవుదామని ఆయన స్పష్టం చేశారు.

ఎన్నికల కోడ్ ముగిసినా
తొలగని నేతల ముసుగులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంతోపాటు, నియోజకవర్గ పరిధిలోని కోట మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా రాజకీయ నాయకులకు వేసిన ముసుగులు కోడ్ ముగిసినా తొలగించలేదు. కోటలో మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి విగ్రహంకు ముసుగు తొలగించలేదు. అలాగే గూడూరులోనూ ప్రముఖుల విగ్రహాల ముసుగులను తొలగించలేదు. దీంతో పట్టణ ప్రజలు, ఆయా నాయకుల అభిమానులు అధికారులు స్పందించి ముసుగులు తొలగించాలని కోరుతున్నారు. ఆ దిశగా అదధికారులు స్పందించాలి.

విద్యుత్ షాక్ తో గొర్రె మృతి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పురపాలక పరిధిలోని పోటుపాలెం వద్దనున్న లెమన్ సిటీ లేఔట్ లో విద్యుత్ తీగ తెగిపడి ఆదివారం గొర్రె మృతి చెందింది. స్థానికులు విద్యుత్ శాఖ ఏఈకి ఫోన్లో సమాచారం అందించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. ఒకవేళ మనుషులకే ఆ పరిస్థితి ఎదురైతే ఏం చేస్తారని విద్యుత్ శాఖ అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా విద్యుత్ శాఖ స్పందించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఎంజీఎం విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ వారు ఆదివారం విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్ష ఫలితాల్లో శ్రీకాళహస్తి పట్టణంలోని ఎంజీఎం కళాశాల విద్యార్థి ఎ.వినయ్ కు జాతీయ స్థాయిలో 12,159వ ర్యాంకు, ఓబీసీ విభాగంలో 2,789వ ర్యాంకు వచ్చింది. ఈ విద్యార్థిని కళాశాల డైరెక్టరు గుడ్లూరు మయూర్ అభినందించారు. తమ కళాశాల విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్ డ్ లో జాతీయ స్థాయిలో ర్యాంకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ వీఎస్ రత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు..

శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి
కోలా ఆనంద్ ఘన స్వాగతం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి కోలా ఆనంద్ కుమార్ ఘన స్వాగతం పలికారు. భారత ప్రధానిగా ముచ్చటగా మూడవసారి నరేంద్ర మోడీ ప్రమాణం చేయు సందర్భంగా వారికి ఆశీస్సులు అందజేయడానికి విచ్చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారికి ఢిల్లీ విమానాశ్రయం నందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ స్వాగతం పలికి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అలాగే బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉపరాష్ట్రపతి పెద్దలు ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఢిల్లీ లోని వారి నివాసం నందు మర్యాదపూర్వకంగా కోలా ఆనంద్ కలిశారు.

కళాతరంగిణి విద్యార్థులకు బహుమతుల ప్రదానం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : పలమనేరులో తెలుగు సాహిత్య , సాంస్కృతిక సేవాసమితి అధ్వర్యంలో ఆదివారం జరిగిన సాంస్కృతికోత్సవంలో బైరెడ్డిపల్లె కళాతరంగిణి సంస్థ చిన్నారులు ఉత్తమ కళాప్రతిభ కనబరచారు. శాస్త్రీయ భక్తి సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులు లహరి, హిమనశ్రీ, మధుశ్రీ, పావని, చరిత, చిత్ర, అనుష్క, దర్శిని, చరణ్ సాయి, గగన్ లను తెలుగు సాహిత్య సాంస్కృతిక సేవాసమితి అద్యక్షులు తులసినాథం నాయుడు అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అలాగే చిన్నారులకు ఉత్తమ శిక్షణనందించిన కళాతరంగిణి వ్యవస్థాపకులు రాజేష్ బాబును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుష్ప, శ్రీపురం సీతారామయ్య, మాధవ రెడ్డి, శ్రీరామచంద్రమూర్తి, సీనియర్ ఆర్టిస్ట్ మస్తాన్, గోపి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

రేపు ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర -తిరుపతి : అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూన్ 11వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆలయంలో జూన్ 17 నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 11 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు.

అపాచీ కార్మికులపై దుండగులు దాడి
కత్తులతో బెదిరించి మోటార్ సైకిల్ తో పరార్

విశాలాంధ్ర - తడ : మోటార్ సైకిల్ పై అపాచీ పరిశ్రమకు నైట్ షిఫ్ట్ కి వెళుతున్న ఇద్దరు కార్మికులపై గుర్తుతెలియని దుండగులు కత్తులతో బెదిరించి మోటార్ సైకిల్ ను అపహరించుకొని వెళ్లిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది . తడ ఎస్సై పి. నరసింహారావు సమాచారం మేరకు వరదయ్యపాలెం మండలం పులియాలం గ్రామానికి చెందిన మల్చి పరంధామ మరియు రవి అనే ఇద్దరు కార్మికులు అపాచీ పరిశ్రమలో నైట్ డ్యూటీ కి మోటార్ సైకిల్ పై అడవి దారిలో వెళుతుండగా అడవి మధ్యలో ముగ్గురు దుండగులు మోటార్ సైకిల్ ను ఆపి కత్తులతో బెదిరించి వారి వద్ద నున్న నగదు, బంగారపు చైను ఇవ్వాలంటూ బెదిరించడంతో కార్మికులు ఇద్దరు భయపడి అడవిలోకి పరిగెత్తారు. కొంత సమయం తర్వాత వచ్చి చూడగా దుండగులు మోటార్ సైకిల్ ను తీసుకెళ్లినట్లు గుర్తించి ఆదివారం ఉదయం తడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు

బోయకొండ గంగమ్మను దర్శించుకున్న మాజీ చైర్మన్

విశాలాంధ్ర-చౌడేపల్లి : ప్రముఖ శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మాజీ చైర్మన్ ఎస్కె వెంకటరమణారెడ్డి ఆదివారం సందర్శించారు. ఆలయ అధికారులు ఆయనను సాదరంగా ఆహ్వానం పలికి గంగమ్మ దర్శనం గావించారు అనంతరం వేద మండపంలో ఆశీర్వాదం అమ్మవారి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో అమ్మవారిని దర్శించుకున్నామని అదేవిధంగా దైవచింతన ఆలయ అభివృద్ధి చేసే వారికే నియోజకవర్గ బాధ్యులు కానీ జిల్లా మంత్రులు బోయకొండ చైర్మన్ గిరి ఇవ్వాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు . ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ నేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తాను పనిచేస్తున్నానని పదవులు ఆశించి చేయలేదన్నారు. ఊపిరి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీలోనే ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మనోహర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.